**సింహప్రసాద్**

# లిఫ్ట్




**ఈ రోజుల్లో పైకి రావాలంటే ఎవరొకళ్ళు లిఫ్ట్ ఇవ్వాలి. పుల్ ఇచ్చేవాళ్ళుండేనే పైకెళ్లగలం. అంచేత తనక్కూడా అలా ఎవరైనా వుంటే....లిఫ్ట్ ఇస్తే....? ఎంత బావుంటుంది?**

ఆ ఆరంతస్తుల బిల్డింగులోని నాలుగో అంతస్తులో వున్న ఓ పెద్ద కంపెనీ తాలూకు ఆఫీసులో వుద్యోగం వచ్చింది రామ్మూర్తికి.

ఆ భవనం ముందాగి తలెత్తిచూశాడు.

ఆకాశాన్ని ముద్దుపెటుకోబోతోందా అన్పించిందతడికి. అలాటి దివ్యహర్మ్యాలలో వుద్యోగం చెయ్యబోతున్నాడని గుర్తొచ్చేసరికి అతడి భుజాలు వుబ్బొంగాయ్.

"నేను చాలా అదృష్టవంతుడ్ని" అనుకున్నాడు పదే పదే.

భవన సౌందర్యాన్ని ఆస్వాదించేక లోపలికి నడిచాడు.

ఓ ప్రక్కన మెట్లు కన్పించాయ్.

మెట్లెక్కసాగాడు త్వరత్వరగా హుషారుగా వుద్వేగంతో ఆనందోత్సాహంతో.

ఇదివరకెన్నో మెట్లెక్కాడు దిగాడు. ఎన్నో ఆఫీసుల చుట్టూ ఆఫీసర్ల ఇళ్ళచుటూ తిరిగాడు. కాని ప్రతిసారీ జారిపడ్డాడు తప్ప వుద్యోగంరాలేదు

ఆఖరికి అదృషవశాత్తూ ఇప్పుడొచ్చింది. తను రియల్లీ ఎ లక్కీఫెలో!

తన జీవితం ఇక పైనే పైపైనే పోతుంది తప్ప జారి పడ్డం వుండదుగాక వుండదనుకున్నాడు మెట్లెక్కి అంతస్తులు దాటేస్తూ.

నాలుగో అంతస్తులోకి వచ్చేశాడు.

"అరె! అప్పుడే అన్ని మెట్లెక్కి వచ్చేశానా!" యను ఆశ్చర్యంగా వుందతడికి. కొంచెం గర్వంగా కూడా అన్పించింది.

"నాలుగో అంతస్తుకేమిటి ఆరో అంతస్తుకైనా సరే ఇట్టే ఎక్కిపోగలడు—ఎగిరిపోగలడు. ఎంచేతంటే తనిప్పుడు అప్ వర్డ్ జర్నీలో వున్నాడు. తనదిప్పుడు శుక్రమహర్దశ"

ఆఫీసులో కెళ్ళొంటే గుండెలు దడదడలాడాయ్. నిన్న అపాయింట్ మెంట్ ఆర్డర్ వచ్చిందో లేదో ఇవాళప్పుడె జాయినవ్వడానికి వచ్చేశాడు తను. ఆఫీసర్లేమీ అనరుకదా? ఎందుకంటార్లే పైగా తను పంక్చ్యువల్ అని మెచ్చుకోవచ్చుకూడా. తనకేంపని అప్పగిస్తారో. ఒకవేళ కర్మకాలి పని సరిగ్గా చెయ్యలేకపోతే వుద్యోగం పీకెయ్యరుకదూ? ఛా-అలాటిదేం జరగదు. తను తన డ్యూటీ గురించి ఇట్టే తెలుసుకొని ఇట్టేఫాలో అవడం ఖాయం!

ఒకతని దగ్గరికెళ్ళి అప్పాయింట్ మెంట్ ఆర్డర్ చూపించాడు. ఎస్టాబ్లిష్ మెంట్ సెక్షన్లోకి వెళ్ళమన్నాడతడు. ఆ సెక్షన్ ఎక్కడో కనుక్కొని వెళ్ళి ఓ క్లర్క్ కి చూపించాడు అతడు రెండు ప్రశ్నలు వేసి ఎకౌంటెంట్ దగ్గరికెళ్ళమన్నాడు. అతడో నాలుగు ప్రశ్నలు వేసి సెక్షన్ ఆఫీసర్ దగ్గరకెళ్ళమన్నాడు అక్కడ్నుంచి మళ్ళీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ దగ్గరకెళ్ళాడు. జాయినింగ్ రిపోర్ట్ రాసివ్వమన్నారాయన. రాసిచ్చాడు. ఆయన దాని మీదేదో రాసి సెక్షన్ ఆఫీసర్ దగ్గరకెళ్ళమన్నాడు. ఆయన తన పి. ఎ. ని కన్సల్ట్ చేసి మిమ్మల్ని ఫలానా సెక్షన్ లో డిశ్పాచ్ క్లర్క్ గా వేసేమన్చెప్పి ప్యూన్ని తోడిచ్చి పంపారు.

అంతవరకూ డిశ్పాచ్ క్లర్క్ గా వున్న అప్పారావు చార్జిని రామ్మూర్తికప్పజెబుతూ "డిశ్పాచ్ అంటే స్వంత బుర్రవుపయోగించక్కర్లేని పనండీ. మన ఆఫీసు నుండి బయటికెళ్ళే వుత్తరాల్ని పంపించడమన్నమాట. స్టాంపులవీ ప్యూన్ అంటిస్తాళ్ళెండీ. మీరు మాత్రం స్టాంప్స్ ఎకౌంట్ ని జాగ్రత్తగా మెయిన్ టెయిన్ చెయ్యాలి. ఏరోజు వచ్చిన వుత్తరాలు ఆ రోజే ఎంతాలస్యమైనా సరే పోస్టులో వేయించాలి" అన్నాడు.

సంతోషంతో తలూపాడు రామ్మూర్తి "ఓస్. ఇదీ ఓ పనేనా" అనుకుంటూ.

వెంటనే పని మొదలు పెట్టాడు రామ్మూర్తి.

"అంత కంగారు పడకిరాద్సార్" సిగరెట్ కాలుస్తూ అన్నాడు ప్యూన్ నర్శిం .

"ఏం?"

"తాపీగా చేద్దురుగాన్లెండి. క్రొత్తగా జాయినైన వాళ్ళు సెక్షన్లోని అందరికీ టీలో డ్రింకో ఇప్పించడం ఇక్కడి ఆనవాయితీ అండి"


"అలాగే. కేంటీన్లో చెప్పు అయితే. డబ్బిస్తాను"

"కూల్ డ్రింక్స్ చెప్పేస్తానండి. మన 'డి' సెక్షన్ లో పన్నెండు మంది వున్నారండి. ఓ ఇరవై రూపాయలివ్వండి చెబుతా"

ఇవ్వక తప్పలేదతడికి.

అంతా డ్రింక్స్ తాగివచ్చి థాంక్స్ చెప్పడంతో రామ్మూర్తి ఆనందానికంతులేకపోయింది. భలే ఆఫీసులే అనుకున్నాడు స్టాఫ్ని తలచుకుని. తన పని గురించి కూడా గర్వపడ్డాడు. మొత్తం ఆఫీసు వుత్తరాలన్నీ తన చేతుల మీదుగానే బయటికెళ్ళాలంటే తనది చాలా గొప్ప సీటు కాదూ? పైగా తనొక్కడికి ప్రత్యేకింగా ప్యూను! ఒక్క ముక్కలో చెప్పాలంటే ఇలాటి ఆఫీసులో ఉద్యోగం చెయ్యడమే ఓ గొప్పవరం!

మర్నాడు ఠంచన్ గా 9 50 ని. లకి ఆఫీసు కొచ్చేసి మెట్లెక్కసాగాడు రామ్మూర్తి. కాని ఎంచేతనో నిన్నటంతటి హుషారు లేదు. ఇదెం



న్యూసెన్సురా బాబూ అన్నట్టుగా ఎక్కుతున్నాడు.

"తమ ఆఫీసు ఫోర్త్ ఫ్లోర్‌లో వుందని పొంగిపోయాడు గాని రోజూ దగ్గర దగ్గర నలభై మెట్లెక్కి దిగాలంటే చావుయాతనే" అన్పిస్తోందతడికి.

అవాళ మరికొన్ని విశేషాలుకూడా తెలిశాయి రామూర్తికి. తమ ఆఫీసులో చాలా కేడర్లు వున్నాయిట యల్డీసీ అయిదారేళ్ళకిగాని యుడీసీ అవ్వడట. యూడీసి ఎకౌంటెంట్ అవడానికి ఎనిమిదేళ్ళు పడుతుందిట. అతడు సెక్షన్ ఆఫీసర్ పి.ఎ. అవడానికి ఆరేడేళ్ళు పడుతుందిట. అతడు సెక్షన్ ఆఫీసరవడానికి అయిదేళ్ళు పడుతుందిట. ఆపైనింకా ఏ జియమ్. జె.జి.యమ్ జి. యమ్ వున్నార్ట ఈ పరమపదసోపాన క్రమం చూసేసరికి రామ్మూర్తికి మూర్ఛవచ్చినంత పనయ్యింది. ఈ లెక్కన తను బహుశా సెక్షనాఫీసర్ పి.ఏ గానే రిటైరై పోవాల్తప్ప కనీసం ఆఫీసర్ అనికూడా అన్పించుకోలేడు గాకి లేడు

తనతోబాటే చదివినవాళ్ళు బ్యాంకులో ఇతర ఆఫీసులో కాలేజీల్లో జేరినవాళ్ళు ఎవో టెస్టులవీ పాసై చుక్కలుచూస్తామని చెబితే తనకీ వుద్యోగంవస్తే తనెలాగూ మెరిట్ గనుక పైకొస్తానను కున్నాడుగాని బొత్తిగా గొట్టెతోక వుద్యోగంలోకొచ్చి పడాతానని కలలోకూడా అనుకోలేదు :

దుఃఖం ముంచుకొచ్చెయ్య సాగింది రామ్మూర్తికి.

ప్యూన్ నర్సింలు ఏవేవో కబుర్లు చెబుతోంటే అన్యమనస్కంగా వుండిపోయాడు అవాళంతా రామ్మూర్తి.

మూడోరోజున యథాప్రకారం మెట్లపై వెళ్తోంటే "అటెక్కడికిసార్" అని పలకరించాడు నర్సింలు.

"ఆపీసుకే. ఏం అలా అడుగుతున్నావ్ ?"

"మరలా వెళుతున్నారేం · మెట్లెక్కి వెళ్ళడానికాసార్ ?"

తలూపాడు రామ్మూర్తి

"మెట్లెక్కి యాతనపట్టం ఎందుకుసార్ లిఫ్టువుండగా. రండి చూపిస్తా" నంటూ ఎంట్రన్స్ హాలులో ప్రక్కనేవున్న రూమ్ ముందాగాడు నర్సింలు.

లిఫ్ట్ విషయం గుర్తులేనందుకు ఒక ప్యూన్ చేత చెప్పించుకోవలసి వచ్చినందుకు కొంచెం సిగ్గుపడ్డాడు రామ్మూర్తి. ఇదివరకెప్పుడో ఓ సినిమాలో చూశాడు లిఫ్ట్‌ని. కాని దానిగురించి తనకి పెద్దగా ఐడియాలేదు. మెట్లువున్నాయి గనుక అంతా మెట్లెక్కే వెళుతూంటారు కాబో లనుకున్నాడు. ఈరూమ్ ముందు నిన్నా మొన్నా కూడా కొందరు నిలబట్టం చూశాడు గాని అందులో ఏ ఎంక్వైరీ ఆఫీసులాంటిదేమైనా వుందేమో ననుకున్నాడు గాని లిఫ్ట్ వుంటుం దనుకోలేదు ,

ఓ స్విచ్ నొక్కాడు నర్సింలు.

గుమ్మంపైన ఎర్రటి అంకెలు వెలుగుతూ మారసాగాయ్.

6, 5, 4 3, 2....

తలుపులు తెరచుకున్నాయ్.

లోపల్నుంచో ఇద్దరు బయటికొచ్చారు

"రండిసార్" అంటూ నర్సింలు లిఫ్ట్ ఎక్కాడు. రామూర్తి అనుసరించాడు.

లిఫ్ట్ బోయ్ స్విచ్‌నొక్కగానే తలుపులు మూసుకున్నాయ్. తామున్న 'గది' మెల్లగా పైకి లేవసాగింది. రామూర్తి వూపిరి పీల్చడం మానేసి వింతగా ఎక్సైట్‌గా పీలవసాగాడు.

లిఫ్ట్ ఆగింది. తలుపులు తెరచుకున్నాయ్.

ఇద్దరూ లిఫ్ట్‌లోంచి బయటికొచ్చారు.

అది నాలుగో ఫ్లోర్

రామూర్తి ఆశ్చర్యాని కవధుల్లేక పోయాయ్.

ఒక్క నిమిషానికన్నా ముందే వచ్చేశారు లిఫ్ట్‌లో. ఇలాటి దగ్గరిదోవ గురించి తెలుసుకో కుండా రోజూ తను పదిహేను నిమిషాలపాటు మెట్లెక్కి వస్తున్నాడు

నిజంగా తనెంత అమాయకుడు !

"ప్రతిదానికీ దగ్గరిదార్లు దొడ్డిదార్లు వుంటాయి సార్" అన్నాడు నర్సింలు.

అతడి వంక కొంచెం ఆశ్చర్యంగా చూసి తన సెక్షన్ వైపు నడిచాడు రామూర్తి.

మధ్యాహ్నం లంచ్ అయ్యాక ప్రొద్దున్న రిజిస్టర్‌లో ఎంటర్ చేసిన లెటర్స్‌ని కవర్లలో పెట్టి ఎడ్రస్సులురాసి నర్సింలుకి ఇస్తున్నాడు అంటించడానికి రామ్మూర్తి.

"నన్నడిగితే ఇయాలరేపు నెమ్మదిగా వెళ్ళి నీళ్ళు తాగేకన్నా పరుగెత్తుకెళ్ళి పాలుత్రాగటం మంచిదంటాను- ఏవంటార్సార్ ?"

"కాని పరుగెత్తి పాలు త్రాగేకన్నా నెమ్మదిగా వెళ్ళి నీళ్ళుత్రాగటం మంచిదని సామెత కదా"

"అదంతా పాతపద్ధతిసార్. అప్పారావుగారు తెల్సుగామీకూ. అదేసార్ మీకన్నా ముందు డిశ్పాచ్ క్లర్క్‌గా చేశారే ఆయన. ఆ సార్ గారు రెండు సంవత్సరాలు యల్డీసీగా చేశారో లేదో యూడీసీ అయిపోయారు. బాషాగారూ రంగనాధంగారూ వారూ నాలుగేళ్ళ నుంచి యల్డీసీలగానే చేస్తున్నారు. వాళ్ల యూడీసీ లవ్వ డానికింకా రెండేళ్ళు పట్టొచ్చుసార్"

"అదేవిటీ సీనియర్స్ వుండగా జూని యర్స్‌కి ముందు ప్రమోషన్ రావడం ఏమిటీ ? మన ఆఫీసులో సీనియారిటీ ప్రకారం ప్రమోష న్లివ్వరా ?" కాస్త గాభరాగానే అడిగాడు రామ్మూర్తి.

"ఇస్తారుసార్. కాని కొన్ని దొడ్డిదార్లుకూడా వున్నాయిసార్. అప్పారావుగారిలాగే పైకె ళ్ళారు. ఇంకో రెండేళ్ళలో ఎకౌంటెంట్ కూడా అయిపోతారుసార్"

"అయితే ఇక్కడకూడా బంధుప్రీతి, లంచ గొండితనం, కాకాయిజమ్ వున్నాయన్నమాట" అసహ్యంగా ఫీలవుతూ అన్నాడు.

క్రిష్ణ పరమాత్మలా నవ్వాడు నర్సింలు.

"అవిలేనివెక్కడసార్ ?"

రామ్మూర్తి తనువూ మనస్సూకూడా వుడికి పోతున్నాయ్. దేశంలో అవినీతి విలయతాం డవం చేస్తోంది అన్నిరంగాల్లోనూ. ఇలావుంటే ఇంక దేశమే గతి బాగుపడునోయ్ ?

అవాళంతా ఆ విషయంగురించే తీవ్రంగా ఆలోచిస్తూంది పోయాడు రామ్మూర్తి. రాత్రి పడుకునే ముందుకూడా అదే ఆలోచిస్తోంటే అతడి ఆలోచనలు మరో మలుపు తిరిగాయ్.

ఈరోజుల్లో పైకి రావాలంటే ఎవరొకళ్లు లిఫ్ట్ ఇవ్వాలి. పుల్ ఇచ్చేవాళ్ళుంటేనే పైకెళ్ళ గలం. అంచేత తనకూ్కడా అలా ఎవరైనా వుంటే....లిఫ్ట్ ఇస్తే....? బహుశా నర్సింలుకి అప్పారావుకి లిఫ్ట్ ఇచ్చినతని గురించి తెలిసే వుండొచ్చు. అతడిద్వారా ప్రొసీడ్ అయితే ?

అదే బావుంటుంది. అలాగే చెయ్యాలను కున్నాడు.

అవాళ హాయిగా నిద్రపటింది.

మర్నాడు తనొక్కడూ లిఫ్ట్ ఎక్కి ఆఫీసు కెళ్ళాడు. లంచ్ టైములో కేంటీన్‌కి నర్సింలుని కూడా తీసుకెళ్ళి టీ టిఫిను ఇప్పించాడు.

నర్సింలు ముందు కొంచెం ఆశ్చర్య పోయినా తర్వాత అర్ధమైనట్లు నవ్వేడు. ఆ నవ్వుకి రామ్మూర్తి కొంచెం కంగారుపడాడనే చెప్పాలి.

"అప్పారావుగారికి లిఫ్ట్ ఇచ్చింది ఎవరు నర్సింలూ" మామూలుగా అడుగుతున్నట్లడిగాడు రామ్మూర్తి.

ఈ ప్రశ్న వస్తుందని నాకుతెలుసులే అన్నట్లు చూసి నవ్వి "మన సెక్షనాఫీసర్ ఆనందరావుగారే సార్" అన్నాడు.

"ఆనందరావుగారా ?"

తలూపి అన్నాడు 'ఆయనే సార్ ఆయన మన కాన్ఫిడెన్షియల్ రిపోర్టులో బాగారాస్తే సీనియారిటీ వున్నా లేకపోయినా ప్రమోషన్ ఇచ్చేస్తారు మన యమ్. డీ. గారు. మన యమ్. డీ. గారు యమస్ట్రిక్టు లెండి. బాగా పన్చేసేవాళ్ళకాయన బాగా ప్రమోషన్లిస్తారు సార్."

"ఎవరు బాగా పనిచేస్తున్నారో ఆయనకెలా తెలుస్తుంది ?"

"కాన్ఫిడెన్షియల్ రిపోర్టులు చూస్తూంటా రండి. అంచేత మనం మన కాన్ఫిడెన్షియల్ రిపోర్టులో బాగా రాయించుకుంటే పైకెళ్ళి పోయామన్న మాటే"


రెండు నిముషాలయ్యాక అన్నాడురామ్మూర్తి "నీకేమయినా తెల్సా నర్సింలూ ?"

"నాకు తెలీకపోవడం ఏవిట్లెండి. కానీ కొంచెం తింటారండాయన"

"ఏమాత్రమేవిటి ?"

"నాలుగయిదు వందలవరకూ...."

రామ్మూర్తి ఒక్కక్షణం-అవును ఒక్క క్షణమే ఆలోచించాడు. ఆనందరావుగార్ని కాకా పట్టి పైపైకి వెళ్ళిపోవడమా ? లేక ఇలాగే గొర్రె తోకలానే వుండిపోవడమా అని.




## నమ్మకం

"ఓరోజు రోడ్ మీద పోతూ ట్రక్ కింద పడబోయాను. ఏదో నాగీత బాగుండి తప్పు కున్నా..." అన్నాడు హస్త సాముద్రికం మీదనమ్మకంవున్నరంగారావు. రామారావుతో.


"నీకు బుద్ధుందా ! రోడ్డుకి వారగా నడవాలని తెలీదూ ?" అరిచాడు రామారావు

"ఫరవాలేదు. ఇంకా ముప్పయి ఏళ్ళదాకా ఢోకాలేదు. చూడు నా ఆయుర్దాయం రేఖ" అన్నాడు రంగారావు.

"నే చూస్తే మాత్రం ఆ డ్రయివర్‌కి ఎలా తెలుస్తుంది ?" అన్నాడు రామారావు.

-ఎస్. వాహద్ (బొంబాయి)

భరించలేక ! —కామేష్






కాపీ

"ఎవరైనా మీ నవలలు కాపీకొడితే ఏం చేస్తారు ?" అడిగాడు రమణరావు రచయిత్రి రమాదేవిని

"వాడి అడ్రస్ తెలుసుకుని ఎళ్ళు రాల గొడతా" అంది రమాదేవి.

"మరి మీరురాసిన ఈ నవల. నా నవలకు కాపీ" అన్నాడు రమణరావు తక్కున.

-సి బి. రంగస్వామి (హైదరాబాద్)

"ఎప్పుడు వెళదాం ?"

"సాయంత్రమే వెళదాంసార్"

"సరే"

మరి కొంచెం సేపున్నాక "ఒక యాభై రూపాయలుంటే ఇవ్వండి సార్ కొంచెం అర్జంటు పనుంది. జీతాలాగానే ఇచ్చేస్తాను" అనడిగాడు నర్సింలు.

ఇవ్వనంటే ఆనందరావుగార్ని పరిచయం చెయ్యనంటాడేమోనని ఇచ్చేడు రామ్మూర్తి "ఇది తిరిగి వచ్చే చేబదులు కాదనుకుంటాలే" అనుకుంటూ.

అన్న ప్రకారం నర్సింలు అవాళే రామ్మూర్తిని ఆనందరావుగారింటికి తీసుకెళ్ళి పరిచయం చేశాడు.

ఆయన వాళ్ళని కూర్చోమనకుండానే నోట్లోని పైప్‌ని బయటికి తియ్యకుండానే ఎన్నో అడిగారు-చెప్పేరు. రామ్మూర్తి మంచి కుర్రాళ్ళా వున్నాడన్నారు. సెకండ్ క్లాసులో పాసయ్యావంటే మెరిట్ స్టూడెంట్‌వే అన్నారు. అలాటి అతడ్ని డిస్పాచ్ క్లర్క్‌గా వెయ్యడం దారుణం అన్నారు. త్వరలోనే సీటు మార్పిస్తానని హామీ ఇచ్చారు. కులం గోత్రం కనుక్కొని "మావాడివే నన్నమాట" అని మెచ్చుకున్నారు. "బ్రహ్మచారివికదా రోజూ వస్తూండవోయ్ వరదాగా" అన్నారు.

తలూపి వచ్చేశారు.

తనకి ఒకటిన్నర సంవత్సరాల్లోనే ప్రమోషన్ రావడం ఖాయమని పొంగిపోయి ఎన్నెన్నో కలలు కనేశాడు.

ఒకవారం రోజుల పాటు రోజూ ఆఫీసయ్యాక ఆనందరావుగారింటికెళ్ళాడు రామ్మూర్తి. ఆయనా ఆయన భార్యా అతడికి ఆయన పిల్లలు కూడా అతడి కేవేవో పనులు చెప్పే వారు. డబ్బులివ్వకుండా బజారుకెళ్ళి ఏవో సరుకులు తెమ్మనేవారు. తలూపక తప్పేదికాదతడికి.

నర్సింలు చెప్పినట్లు ఆనందరావుగారొక్కనాడూ డబ్బు అడగలేదు. డబ్బిచ్చేసుకుంటే రోజూ వాళ్ళింటికెళ్ళి చాకిరీ చెయ్యాల్సిన పనీ ఖర్చూ తగ్గునుకదాని ఆరాటంగా కూడా వుంది. ఓ రోజున అదే అన్నాడు ప్యూనుతో "ఆనందరావుగారు డబ్బు తీసుకుంటారన్నావ్. ఆయన ఒక్కనాడూ ఏమీ అడగటం లేదు"

అనుభవజ్ఞుడిలా నవ్వేడు నర్సింలు "ఆయనంతేనండీ. అయిదారు నెలల వరకూ ఏమీ అడగరు. ఆ తర్వాత అడుగుతారు"

రామ్మూర్తి గుండెలు గుభేలుమన్నాయ్. ఆరునెలలు కాకా పట్టాలంటే నెలకి వంద రూపాయలు చొప్పున ఆరు వందలు చిల్లర సరుకులకి ఖర్చు పెట్టాలి. ఆపైన మళ్ళీ అయిదారొందలు హార్డ్‌కేషూ !

దుఃఖం పొంగివచ్చింది. కాని ప్రమోషన్ ఎర ఎదురుగా కన్పించడంతో కళ్ళు తుడిచేసుకున్నాడు.

రోజూలానే అవాళా లిఫ్ట్ ఎక్కాడు రామ్మూర్తి. కాని లిఫ్ట్ సగం దూరం వెళ్ళేసరికి కరెంట్ ఫెయిల్ అవడంతో మధ్యలోనే నిలిచిపోయింది !

"ఇప్పుడెలా ?" గాభరగా అన్నాడు రామ్మూర్తి.

"కరెంట్ వచ్చేవరకూ ఇంతేనండీ" లిఫ్ట్ బోయ్ అన్నాడు.

"ఒకవేళ రాకపోతే ...." అతడికి ముచ్చెమటలు పోస్తున్నాయ్.

"ఈ అనుమానప్పక్షి ఎవడు ?" అన్నట్టు చూశారు లిఫ్ట్‌లోని మిగిలినవాళ్ళు రామ్మూర్తిని.

కాని అదేం పట్టించుకునే స్థితిలో లేడతడు. గాలి స్థంభించిపోవడంతో వూపిరి సలపనట్లుగా వుంది. గుండె అతివేగంగా కొట్టుకొంటోంది. షర్టూ పాంటూ తడిసిపోయాయి.

ఈ త్రిశంకు స్వర్గం-కాదు నరకం నుంచి రక్షించమని వేయి దేవుళ్ళకి మొక్కుకున్నాడు. అయినా ఫలితం కన్పించలేదు. అంతకంతకూ వూపిరి అందటం లేనట్టుగా వుంది. వుద్వేగం పెరిగిపోసాగింది. గుండెల్లో రైళ్ళు ఢీకొంటూంటే భయవిహ్వలుడై వుచ్ఛ్వాసనిశ్వాసాలు భారంగా సాగిస్తూ చుట్టూ చూడసాగాడు.

కరెంట్ వచ్చింది. లిఫ్ట్ వెళ్ళి నాలుగో ఫ్లోర్‌లో ఆగింది.

మిగిలిన వాళ్ళని తోసుకుని బయటికెళ్ళాడు రామ్మూర్తి.

గాఢంగా వూపిరితిత్తుల్నిండా గాలి పీల్చుకుని వదిలాడు.

మృత్యువు నోట్లోంచి తప్పించుకున్నట్టుగా వుంది. "ఇంకొంచెం సేపు కరెంటు రాకపోతే ....?" అని కంగారుపడ్డాడు. "థాంక్ గాడ్" "బ్రతికిపోయాను ఏనాడో చేసుకున్న పుణ్యం ఇలా కాపాడింది" అని సర్దిచెప్పుకున్నాడు.

అవాళ ఆఫీసుపనికూడా సరిగ్గా చెయ్యలేక

అక్కడికిపో ....   -ఎవిఎమ్



# బజారుకెక్కిన క్రీడా మండలి

గతంలో రాష్ట్ర క్రీడా మండలి వ్యవహారాలు శాసన సభలో చర్చ చర్చ కావడం పాఠకులకు తెలిసిన విషయమే. ఇప్పుడు కరపత్రాల ద్వారా వ్యవహారాలు బజారుపాలయినవి.

ఇటీవల గుంటూరులో ఆంధ్ర ప్రదేశ్ బాస్కెట్‌బాల్ సంఘ కార్యదర్శి శ్రీ వై. వెంకటేశ్వరరావుకు పోస్టుద్వారా 17-3-80 హైదరాబాదు నుండి "నగర క్రీడాభివృద్ధి సంఘం" మరియు "క్రీడాకారుల సమాఖ్య"లచే ప్రచురించబడిన రెండు పేజీల కరపత్రాన్ని చూశాను

గుంటూరు నుండి హైదరాబాదు రాగానే యింకొక కరపత్రం చూశాను ఆ రెండు కరపత్రాలను పరిశీలించి చూడగా, రాష్ట్ర క్రీడామండలిలో పనిచేసేవారే రెండు గ్రూపులుగా తయ్యారై, ఒక గ్రూపు క్రీడల డైరెక్టర్ మీద విమర్శచేసి ప్రచురించగా రెండవ గ్రూపు కార్యదర్శి మీద అభాండాలు మోపి విడుదల చేసింది రాష్ట్ర క్రీడామండలి పెద్దలను బాగుడుతూ. ఆ రెండు కరపత్రాలను ప రిస్తూ యింకొక కరపత్రం వాలీబా శిక్షకులైన శ్రీ సూరారెడ్డి ఏలూరు నుండి ప్రచురించి విడుదల చేశారు.

ఇంతవరకు క్రీడా మండ చరిత్రలో యిటువంటివి జరగలేదు దీనిమూలంగా వచ్చిన లాభం ఏమిటి అసలే మన క్రీడారంగం అంతం మాత్రంగా వున్న యీ రోజుల్లో యీ కరపత్రాల యుద్ధం ఎందుకు ఈ విధంగానే రెండు గ్రూపుల ప్రవర్తించినట్లయితే క్రీడారంగ యింకా పతనం చెందగలదని తెలియ చేస్తున్నాము.

క్రీడారంగ పెద్దలు కూడా విమర్శ లకు తావియ్యకుండా క్రీడాభివృద్ధికి పాటుబడగలరని భావిస్తున్నాము. నగర క్రీడాభివృద్ధి సంఘం, క్రీడాకారుల సమాఖ్యలు స్థాపించిన పెద్దలు ఎవరో బాహాటంగా బయటకువచ్చి ఏమయిన అన్యాయాలు జరిగినట్లయితే ఎదు ర్కొనడం మంచిపని. తిరిగిరాని యిటువంటి కాలాన్ని యీ కరపత్రా ప్రచురణకు వృధా చెయ్యకుండా క్రీడాభివృద్ధికై పాటుబడగలరని ఆశిస్తున్నాము.



బాస్కెట్ బాల్ ఆటగాళ్ళను అభినందిస్తున్న రాష్ట్ర సంఘ కార్యదర్శి శ్రీ వై వెంకటేశ్వరరావు

-ఏకా ✻

---

పోయాడు. లంచ్ టైమ్‌లో మరో గుమస్తా వీర్రాజు అన్నాడు "ఇది విన్నారా రామ్మూర్తి గారూ"

"ఏదండీ?"

"ఇంత క్రితం మీ సీట్లో పనిచేసిన అప్పారావుగార్ని సస్పెండ్ చేశార్ట యమ్.డీ, గురూ"

"ఏం?"

"అతగాడు కాకా పట్టి లంచాలిచ్చి పైకి పోయాడండీ. ఆ విషయం యమ్‌డీగారికి రూఢిగా తెలిసిందట. ఆయనసలే నిప్పులాంటి మనిషి కదా ఇలాటి దగుల్బాజీలు మా ఆఫీసులో వుండకూడదని సస్పెండ్ చేశార్ట. ఇప్పుడే కాదులెండి మొదట్నుంచీ ఆయన పద్ధతంతే. బాగా పనిచేసేవాళ్ళకెంత పుల్ ఇస్తారో ఇలా అడ్డదార్లు తొక్కే వాళ్ళని అంతగానూ అధఃపాతాళానికి తొక్కేస్తుంటారు."

ఆ మర్నాటి నుంచి రామ్మూర్తి రోజూ మెట్లెక్కే తన ఆఫీసుకెళుతున్నాడు. ఇప్పుడు మెట్లెక్కడం దిగటం ఇబ్బందిగా లేదు. స్వయం కృషితో, స్వయం ప్రతిభతో స్వశక్తితో రాణిస్తున్నట్టుగా తృప్తిగా ఫీలవుతున్నాడు. అంతే కాదు, ఆనందరావుగారింటికెళ్ళడం కూడా మానేశాడు!

✻